క్లుప్తంగా

నేడు మెగా వైద్యశిబిరం

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస నర్సింగ్ హోంలో రాపోలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మలక్‌పేట్ యశోద ఆస్పత్రి వారి సహకారంతో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వహకులు డాక్టర్ రాపోలు రఘునందన్ మంగళవారం తెలిపారు. ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభిస్తారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శివన్నగూడలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడలో లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి మంగళవారం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు గ్రామ శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు యాదగిరి తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి రైతుల ఇబ్బందులను తొలగించారని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ వంశీకృష్ణ, లైన్‌మన్ అమరేందర్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల


పోస్టర్‌ను విడుదల చేస్తున్న మహిళా ప్రతినిధులు

నకిరేకల్ : మంచిర్యాలలో ఈనెల 24 జరిగే పీఓడబ్ల్యూ ఐక్యత సభలను జయప్రదం చేయాలని రూపొందించిన ప్రచార పోస్టర్‌ను నకిరేకల్‌లో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర మంగళవారం విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం ప్రతినిధులు మామిడోజు నాగమణి, వరమ్మ, సూర్యకళ, ప్రభావతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం


ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

కేతేపల్లి: అనారోగ్యం బారిన పడిన నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి కార్పొరేట్ స్థాయిలో ఆధునిక వైద్య సేవలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లికి చెందిన అవ్వారి ఆరోగ్యయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి ముందస్తుగా మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ డైరెక్టర్లు ఎం.పరుషయ్యగౌడ్, బయ్య ముత్తయ్య, నాయకులు ఎ.వెంకట్‌గౌడ్, అవ్వారి కిరణ్ పాల్గొన్నారు.

రఘునందన్‌కు అవార్డు


రఘునందన్

రామగిరి(నల్లగొండ): పొగాకు నియంత్రణకు కృషి చేస్తున్న మాచన రఘునందన్‌ను టాటా మెమోరియల్ సెంటర్ (టీఎమ్‌సీ) అవార్డుకు ఎంపిక చేసింది. హైదరాబాద్‌కు చెందిన రఘునందన్ నల్లగొండ పౌర సరఫరాల శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్నాడు. గత 22 ఏండ్లుగా సమాజహితానికి పొగాకు నియంత్రణకు పాటుపడడం ప్రేరణ కలిగిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. రఘునందన్ అవార్డుకు ఎంపికయినట్లు టీఎమ్‌సీ ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు రఘునందన్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: నల్లగొండలో బుధవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ లైన్ పనులు జరిగే మిర్యాలగూడ రోడ్డు, ప్రకాశంబజార్, మాన్యంచెల్క ప్రాంతాల్లో విద్యుత్ సరపరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

కనగల్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ బుధవారం కనగల్ క్రాస్ రోడ్డులో మాదిగ కవులు, రచయితలు, గాయకులు, మేధావులు, గాయకులు ఆధ్వర్యంలో నిర్వహించే మండల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కందుల మోహన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు ముఖ్య అతిథులుగా ఏపూరి సోమన్న, 50 మందికి పైగా రాష్ట్ర స్థాయి కళాకారులు హాజరవుతారని తెలిపారు.సమావేశంలో దుబ్బ సత్యనారాయణ, దుబ్బ దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరసనలు.. నిలదీతలు !


మునుగోడు గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు


గట్టుప్పల్‌లో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

- ప్రజాపాలన సభల్లో పేదల అసంతృప్తులు
- పథకాలకు అనర్హులను ఎంపిక చేశారని మండిపాటు
- సర్దిచెప్పిన అధికారులు, మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచన

చిట్యాల: రేషన్‌కార్డు మంజూరు కాలేదని కొందరు.. భూములున్న వారిని ఆత్మీయ భరోసాకు ఎంపిక చేశారని మరికొందరు.. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైందని ఇంకొందరు.. ఇలా ప్రజాపాలన గ్రామ సభల్లో పేదల అసంతృప్తి, ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి. ఏ కారణం చేత తమను లబ్ధిదారులుగా ఎంపిక చేయలేదో చెప్పాలంటూ తొలిరోజు అధికారులను నిలదీయడంతో పాటు నిరసనలు పెల్లుబికాయి. నల్లగొండ డివిజన్ పరిధిలోని నకిరేకల్, నల్లగొండ, మునుగోడు తదితర నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో మంగళవారం ప్రారంభమైన ప్రజాపాలన సభల్లో ఇవే ఆవిష్కృతమయ్యాయి. చిట్యాల మండలంలోని ఎలికట్టె, ఏపూరు గ్రామాల్లో నిర్వహించిన సభల్లో సంక్షేమ పథకాల అమలుకు లబ్ధిదారులుగా ఎందుకు ఎంపిక చేయలేదని పలువురు అధికారులను నిలదీశారు. ఎలికట్టె గ్రామ సభలో రేషన్‌కార్డు మంజూరు కాలేదని పలువురు నిరసన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కుటుంబసభ్యులకు, పరిమితికి మించి వ్యవసాయ భూములన్న వారికి రేషన్ కార్డులను మంజూరు చేశారని ఆరోపించారు. దీంతో సభ వద్దకు ఎంపీడీఓ జయలక్ష్మీ చేరుకుని జాబితాలో అనర్హులు ఉంటే తొలగిస్తామని, అర్హులు మరోమారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎలికట్టె, ఏపూరు గ్రామాల్లో ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భూములున్న కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎంపికై నట్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. చిట్యాల మున్సిపాలిటీలోని 1వ, 2వ, 3వ, 4వ వార్డులో సభలను నిర్వహించారు. 3వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, తహసీల్దార్ కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనర్హులను ప్రకటించారని అసంతృప్తి

తిప్పర్తి : ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరుకు లబ్ధిదారులనుగుర్తించేందుకు మంగళవారం మండలంలోని దుప్పలపల్లి, తానేదార్‌పల్లి, పజ్జూరు, వెంకటాద్రిపాలెం, జొన్నగడ్డలగూడెం, మామిడాలలో గ్రామ సభలు నిర్వహించారు. తానేదార్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారిని అనర్హులుగా ప్రకటించడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. రేషన్‌కార్డులు కూడా కొందరికే వచ్చినట్లు వాపోయారు. పజ్జూరు గ్రామ సభలో ఎంపీడీఓ పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ సన్నిరాజు, డీటీ ఆబేదాబేగం, ఏఈ పీఆర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనర్హులను ఎంపిక చేశారని..

నార్కట్‌పల్లి : ప్రభుత్వ పథకాలను అనర్హులకు మంజూరు చేశారని మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ప్రజలు ఆవేదనవ్యక్తం చేశారు. మండలంలో చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం, ఏపీ లింగోటం, చిన్నతుమ్మలగూడెం, చిప్పలపల్లి, పల్లెపహాడ్, అక్కెనపల్లి, చౌడంపల్లి గ్రామల్లో సభలు నిర్వహించారు. సర్వే సక్రమంగా నిర్వహించాకుండా లబ్దిదారులను ఎలా గుర్తించారని అధికారులను నిలదీశారు. చిప్పలపల్లి గ్రామంలో ఒకే ఇంటిలో ఇద్దరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. ఆయా కార్యక్రమంలో సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి మాట్లాడుతూ పదకలు మంజురు కాని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ చరిత, ఎంపీడీఓ ఉమేష్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ తరుణ్, ఏపీఓ యాదగిరి ఉన్నారు.

తప్పుల తడకగా లబ్ధిదారుల జాబితా

నాంపల్లి : వివిధ ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితా తప్పుల తడకగా ఉందని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని స్వాములవారి లింగోటం, వడ్డపల్లి, నాంపల్లి, పెద్దాపురం, మల్లపురాజులపల్లి, గట్లమల్లేపల్లి, ముష్టిపల్లి, గానుగుపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పేదలకు అన్యాయం చేశారని వాపోయారు. ఈ పక్రియ నిరంతరం కొనసాగుతుందని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవసింగ్, ఎంపీడీఓ మేరి స్వర్ణకుమారి, ఎంఈఓ మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ మాకొద్దు..

చండూరు (గట్టుప్పల్) : ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక తప్పులు తడక... గ్రామసభ మాకొద్దు అంటూ గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన సభలో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో లబ్ధిదారుల ఎంపిక అస్తవ్యస్తంగా ఉందని సీపీఎం, బీజేపీ, అధికార పార్టీ నాయకులు సైతం ఆందోళనకు దిగారు. గ్రామసభ నిర్వహించకూడదని ప్రజలు అధికారులను డిమాండ్‌చేశారు. రెండు మూడు గంటలకు పైగా సభ ముందుకు సాగలేదు. ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన జరగకుండా బందోబస్తు నిర్వహించారు. చివరకు మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ హాజరై పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు నచ్చజెప్పడంతో శాంతించినా.. సభ అసంతృప్తితో కొనసాగింది. కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.

ఆందోళన చెందొద్దు.. మళ్లీ దరఖాస్తు చేసుకోండి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టూటౌన్: ప్రభుత్వ పథకాల ఎంపిక జాబితాలో పేరు రాని అర్హులు ఆందోళన చెందొద్దని, ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం ఆమె నల్లగొండ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు (పానగల్లు)లో నిర్వహించిన వార్డు సభకు హాజరయ్యారు. వార్డు సభ ప్రక్రియను పరిశీలించి ఆయా పథకాల కింద లబ్ధిదారులనుంచి నూతన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గ్రామసభలలో ఆయా జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు వస్తే నమోదు చేస్తున్నామన్నారు. వార్డు సభల్లో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారు మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. ఆయా పథకాలకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కమిషనర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఆమె వెంట నల్లగొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ప్రభుత్వ పథకాల ఎంపికకు మండలంలోని చిత్తలూరు, వంగమర్తి గ్రామాలలో జరిగిన సభలకు కలెక్టర్ ఇలాత్రిపాఠితో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. జాబితాలో ఎంపిక కాని వారు అసంతృప్తి చెందవద్దని ఎప్పుడైన దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఆయా గ్రామసభల కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి మాన్యానాయక్, ఇంచార్జ్ ఎంపీడీఓ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి సౌమ్యశృతి పాల్గొన్నారు.


శాలిగౌరారం : సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్, చిత్రంలో కలెక్టర్ త్రిపాఠి

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


నకిరేకల్: ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. నకిరేకల్ మండలం నడిగూడెం, ఓగోడు, నోముల గ్రామాలతో పాటు నకిరేకల్ మున్సిపాలిటీలోని 18,17వ వార్డులో మంగళవారం రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు లబ్ధిదారుల ఎంపికపై జరిగిన ప్రజాపాలన సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను ప్రారంభించి అమలు చేస్తోందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, క్రమశిక్షణతో పాలన సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ జమురుద్దీన్, ఎంఈఓ మేకల నాగయ్య, వ్యవసాయాధికారి జానిమియా,కౌన్సిలర్‌లు గాజుల సుకన్య, దైద స్వప్న రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం

కేతేపల్లి : పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరుకు లబ్ధిదారులనుగుర్తించేందుకు మంగళవారం మండలంలోని కేతేపల్లి, భీమారం, ఇప్పలగూడెం, బండపాలెం గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. కేతేపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, డైరెక్టర్లు బయ్య ముత్తయ్య, ఎం.పరుషయ్యగౌడ్, మండల ప్రత్యేక అధికారి జె.హరీష్, తహసీల్దారు ఎస్.మధుసూధన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, ఏఓ బి.పురుషోత్తం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, ఎం.వెంకట్రాంరెడ్డి, జటంగి వెంకటనర్సయ్యాదవ్ తదితరులు పాల్గొన్నారు

గందరగోళంగా మునుగోడు గ్రామ సభ

మునుగోడు: మునుగోడులో నిర్వహించిన గ్రామ సభ గందగోళంగా కొనసాగింది. అధికారులు ముందుగా అధికారులు వివిధ పథకాలకు ఎంపికైన వారి పేర్లను చదివి వినిపించడంతో అసంతృప్తులు వ్యక్తమయ్యాయి. అనేకమంది అర్హులైయినప్పటికి ఎందుకు గుర్తించలేదని అధికారులను నిలదీశారు. వాగ్వాదం తారస్థాయికి చేరడంతో పోలీసులు నచ్చజెప్పి కూర్చోబెట్టారు. మరోమారు సర్వే చేసి అర్హులను గుర్తిస్తామని ఎంపీడీఓ శాంతకుమారి చెప్పడంతో శాంతించారు. అదే విధంగా మరో ఆరు గ్రామాల్లో నిర్వహించిన సభల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. ఆయా కార్యక్రమాల్లో డీపీఓ వెంకయ్య, చండూరు ఆర్‌డీఓ శ్రీదేవిలు, తహసీల్దార్ ఎం.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నల్లగొండ టూటౌన్ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని 6వ వార్డు కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం వార్డు సభలలో భాగంగా మొదటి నీలగిరి పట్టణంలోని 1వ వార్డు నుంచి 12వ వార్డు వరకు వార్డు సభలు నిర్వహించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు అధికారులతో కలిసి వార్డు సభల్లో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు పున్న గణేష్, ఆనంద్, మోహన్ బాబు, ఏఈ దిలీప్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా నిర్వహించాలి

కట్టంగూర్ : గ్రామ సభలను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కురుమర్తి గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిట్టంపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు పాల్గొని మాట్లాడారు. అదే విధంగా మండలంలోని నల్లగుంటబోలు, నారెగూడెం, భాస్కర్ల బాయి, ఇస్మాయిల్‌పల్లి, పిట్టంపల్లి, కురుమర్తి గ్రామాల్లో అధికారులు గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంఏఓ గిరిప్రసాద్, ఎంఈఓ అంబటి అంజయ్య, డీటీ సుకన్య, ఎంపీఓ చలపతి ఉన్నారు.

సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది

మర్రిగూడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చండూరు ఆర్డీఓ వి.శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలంలోని లెంకలపల్లి, శివన్నగూడ, రాంరెడ్డిపల్లి, మర్రిగూడ, యరగండ్లపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అర్హుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని గ్రామ సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.చినముసయ్య, డీటీ జూటూరు తారకరామన్, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఏవో హేమలత, ఎంపీవో బి.రవికుమార్ పాల్గొన్నారు.


నల్లగొండలోని 6వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, కౌన్సిలర్


కట్టంగూర్: కురుమర్తి సభలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి


శివన్నగూడ సభలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీదేవి

నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించం

- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తన స్థాయి మరిచి ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద వారు మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ ప్రజాపాలన కార్యక్రమంలో ఉన్న సమయంలో అనుమతి లేకుండా ఆయన చాంబర్ లోపలికి వెళ్లి రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఏ సమస్య ఉన్నా ధర్నా చేసుకొని వినతిపత్రం ఇవ్వవచ్చని, కానీ చిల్లర రాజకీయాలు చేస్తూ అసభ్య పదజాలంతో దూషించడమేంటని ప్రశ్నించారు. మెంటల్ కృష్ణగా వ్యవహరిస్తే ప్రజలే చీ కొడుతారని తెలిపారు. కంచర్ల భూపాల్‌రెడ్డి తన తీరు మార్చుకోకపోతే బయట కూడా తిరగలేడని హెచ్చరించారు. మంత్రి కోమటిరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

విద్యాప్రగతికి అధ్యాపకులు కృషిచేయాలి



ఎన్జీ కాలేజీలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు

రామగిరి(నల్లగొండ): విద్యాప్రగతికి అధ్యాపకులు కృషిచేయాలని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ సూచించారు. నల్లగొండ ఎన్జీ కాలేజీలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడానికి శ్రమించాలని కోరారు. కరోనా తర్వాత విద్యా ప్రమాణాలు దెబ్బతిన్నాయనే విమర్శలు వస్తున్నాయని వాటిని అధిగమించాలని సూచించారు. కార్యక్రమంలో టీజీసీటీఏ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అనిల్ అబ్రహం, కార్యదర్శి డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవికుమార్, పరీక్షల నియంత్రణాధికారి నాగరాజు, తెలుగు శాఖ ఇంచార్జి వెల్దండి శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, భట్టు కిరీటం, మునిస్వామి, ప్రసన్నకుమార్, గంజి భాగ్యలక్ష్మి, మల్లేశం, సుధాకర్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

నార్కట్‌పల్లి : అఖిల భారత యువజన కాంగ్రెస్ ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం సిజన్ -5 కి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం నార్కట్‌పల్లిలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్ తదితరులు ఉన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

నల్లగొండ: మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఎంఈవో కె. అరుంధతి అన్నారు. మంగళవారం నల్లగొండలోని డీవీఎం బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల అనర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారి ప్రవర్తనలో దూకుడు, ఒత్తిడి, ఒంటరితనం, ఆందోళన, చికాకు, నిద్రలేమి లక్షణాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, జిల్లా ప్రభుత్వ వైద్యులు విజయ్‌కుమార్, సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి,విమల, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు ఆత్మీయ భరోసా కల్పించాలి

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడ రిజర్వాయర్‌లో భూనిర్వాసితులైె చర్లగూడెం గ్రామ ప్రజలకు ప్రభుత్వం ఆత్మీయ భరోసా కల్పించాలని సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు ఎరుకల నిరంజన్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేకాధికారి ఏవో హేమలతకు ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి నజీరా, ఎఫ్‌ఏ యాదయ్య, నాయకులు వెన్నమనేని రవీందర్‌రావు, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

దుండగులను అరెస్ట్ చేయాలి

చండూరు : తుక్కుగూడ జెడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్‌పై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రామలింగయ్య డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు మంగళవారం చండూరు మండలం బంగారిగడ్డ, బోడంగిపర్తి పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ చండూరు మండల ప్రధాన కార్యదర్శి పి గంగాధర్, బి.నర్సింహాచారి, మండల సోషల్ నరేష్ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి


మాట్లాడుతున్న అన్నెబోయిన సుధాకర్, నాయకులు

శాలిగౌరారం: మండలంలోని ఉప్పలంచ గ్రామ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్యపై దాడిచేసిన అదే గ్రామానికి చెందిన రుద్రారం యాదయ్య, రుద్రారం మల్లేశ్, రుద్రారం చినయాదయ్యలను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లయ్య రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక అంతమొందించేందుకు కుట్రపన్ని దాడికి పాల్పడటం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేశ్, నాయకులు బొల్లికొండ గణేశ్, మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, మాజీ సర్పంచ్ అల్లి సైదులు, పెరుమాండ్ల నరేశ్, కదారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారుల నిర్బంధం


పంచాయతీ కార్యాలయ ఆవరణలో అధికారులు

నకిరేకల్ : గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహిస్తూ నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామ ప్రజలు మంగళవారం ప్రజాపాలన సభకు హాజరైన అధికారులను పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. గుంతల రోడ్డుపై నరకయాతన అనుభవిస్తున్నామని.. గ్రామానికి బీటీ రోడ్డు వేసే వరకు ఏ ప్రభుత్వ పథకాలు వద్దంటూ నిరసన తెలిపారు. ప్రజాపాలన సభల్లో భాగంగా ఉదయం తొమ్మిది గంటలకు అధికారుల బృందం నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకుంది. సభ ప్రారంభమయ్యే సమయంలోనే మోదినిగూడెం వాసులంతా పంచాయతీ కార్యలయం వద్దకు చేరుకున్నారు. రోడ్డు సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ.. మాకు ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకాలు కూడా వద్దని, సభ జరగనివ్వబోమ్మని పంచాయతీ కార్యాలయం గేటుకు తాళం వేసి ఆందోళనకు దిగారు. 9.30 గంటల నుంచి 11 గంటల వరకు గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. అనంతరం గేటు తాళం తీయడంతో సభ ప్రారంభమైంది. ఈ విషయం తెలుసుకుని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, నకిరేకల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ లచ్చిరెడ్డి మోదిగూడేనికి చేరుకున్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కాంగ్రెస్ నాయకులకు గుణపాఠం తప్పదు

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

నాంపల్లి : అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుణపాఠం తప్పదని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హెచ్చరించారు. నల్లగొండలో మంగళవారం అరెస్టు చేసిన ఆయనను పోలీసులు నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మున్సిపాలిటీలోనే ఉండి కాంగ్రెస్ కార్యకర్తలతో తనపై దాడులు చేయించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. నెలలపైపడి కాంగ్రెస్ ఫ్లెక్సీలు అలానే ఉంచి బీఆర్ఎస్ ఫ్లెక్సీలనే మున్సిపల్ అధికారులు ఎలా తీస్తారని ప్రశ్నించారు. అంతకుముందు నాంపల్లి, చండూరు, మర్రిగూడ గ్రామాలకు చెందిన ఆ పార్టీ నాయకులు చేరుకుని పోలీస్‌స్టేషన్ ఎదుట గంట పాటు ధర్నా చేశారు. భూపాల్‌రెడ్డికి పలువురు ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, పైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చండూర్ మాజీ అన్నెపర్తి శేఖర్, బొడ సతీష్, జగన్, జెల్లెల సైదులు, కర్నెదయ్య, రామనుంజన్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కలెక్టరేట్ ఎదుట నిరసన


మాట్లాడుతున్న గంజి మురళీధర్

నల్లగొండ టౌన్: పవర్‌లూమ్ కార్మికుల వృత్తి రక్షణ, సంక్షేమానికి చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం నుంచి ఈ నెల 31వరకు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్నట్లు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలిపారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ. 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులందరికి రేషన్‌కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దండంపల్లి సత్తయ్య, గంజి నాగరాజు, కందగట్ల గణేష్, కర్నాటి శ్రీరంగం, భద్రయ్య, రాపోలు వెంకన్న, దశరథ పాల్గొన్నారు.